Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India.

Branches : Medak (Sadasivpet) & Hyderabad (BHEL)
SKLM (Chilakapalem Jn.), East Godavari (Samalkot Jn.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM | సంపుటి : 6 | సంచిక : 3 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 అక్టోబర్ 1-15 | పేజీలు : 8 | ₹ : 5


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

**★ తండ్రి (మహాదేవుడు) తన కుమారుని (యేసుక్రీస్తు) లోక రక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము.**
**★ ఆ 'కాలమున' యెహోవా యెరుషలేము నివాసులకు 'సంరక్షకుడు'గా నుండును**

లోకంలోనున్న జనులు తమ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు..... ఎక్కడో ఓ చోట.... ఎవరో ఒకరి ద్వారా... ఏదో ఓ విధంగా రక్షింపబడుటచూస్తుంటాం లేక వింటుంటాం.మన గూర్చి మనమా లోచించినా ఈ విషయం మన జీవితంలో కూడా జరిగినట్లే కన్పడుతుంది. ప్రతి వారూ ఎవరో ఒకరి ద్వారా ఏదో ఓ విషయంలో రక్షింపబడుట, తద్వారా ఆనాటికి ఆనందింపబడుటా మనకు తెలిసిందే! ఆయా రక్షణలు కొందరికి ఆనాటి వరకే పరిమితమైతే మరికొందరికి జీవితాంతం వరకు నిలిచే ఉంటాయి. అక్కడితో ఆయా రక్షణలు ముగుస్తాయి. లోకంలో ఎవరికి ఎటువంటి రక్షణ దక్కినా అవి వారి ఈలోక జీవితాంతం వరకే. అది సహజంగానే మనం గ్రహించగలం. **'మరణానికి ముందున్న జీవితంలో ఇవ్వబడిన రక్షణ మరణాంతరం కూడా నిలిచి ఉండి రక్షిస్తుందన్న భరోసా కేవలం బైబిల్లో మాత్రమే చూడగలం'.** ఈ విషయంలో క్రైస్తవ పండితులు చెప్పున్న మాటలు ఎంతైనా ఆలోచించదగినవేననుట నిర్వివాదాంశం. ప్రభువైన యేసుక్రీస్తు మనుష్యులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకే అవతరించారని బైబిలు చెప్తుంది. ఆయన చిందించిన రక్తం ద్వారా ప్రతివారు పాపక్షమాపణ 2లో




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

## కృతజ్ఞతలు

'క్రైస్తవనాడు' పేపరు 6వ సంవత్సరములోకి దిగ్విజయంగా ప్రవేశించింది. దేవుని దయ, క్రీస్తు కృప, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతోబాటు మీయందరి ప్రార్థనా సహకారాలే అందుక్కారణమని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం.6వ సంవత్సర ప్రత్యేక పేపరుకు గ్రీటింగ్స్, ప్రార్థనలతో సహకరించిన వారందరికి మా కృతజ్ఞతలు. రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో బైబిలుకు సంబందించి అనేక నూతన విషయాలేగాక లేఖన మర్మాలను తెలియజేస్తాం. ఇప్పటికే అటువంటి సంగతులెన్నో పాఠకులకు చేరవేసాం. రాబోవు పేపర్లు మిస్సవకుండా మీరు పొందాలని ఆశిస్తున్నా. పాత పేపర్లు కావలసిన వారు మాకు వ్రాస్తే వాటికి సంబందించిన జెరాక్సు కాపీలు A4 సైజులో స్పైరల్ బైండింగ్ చేయబడినవి పంపుతాం. ఒక సంవత్సరం (ఆగష్టు రెండవ పేపరు నుంచి మరుసటి సంవత్సరం ఆగష్టు మొదటి పేపరు వరకు) పేపర్లు పోస్టేజితో కలిపి కేవలము 750 రూపాయలు మాత్రమే. -ఎడిటర్


హక్కులు కావాలని క్రైస్తవులనరు!
అస్తవ్యస్థాంధ్రప్రదేశ్! 2లో

తోడు (ఎడిటోరియల్) 3లో
మనిషి పుట్టుక కోతి నుండా?

పనికి మాలిన లీసెర్చ్‌లు 4లో
నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

యు.ఎన్. ఉమెన్స్ డే సెంటినరీ సెలబ్రేషన్స్ - 2011 5లో
చర్చ్ ఆఫ్ క్రైస్ట్

యేసు ఎంత చెప్తే అంత 6లో
...వాడు క్రైస్తవుడే కాడు!

శ్రీమతి బి. అమ్మాజీ ప్రసాద్ చేతుల మీదుగా మందిర ప్రారంభం
మారని జైలు...! 7లో

విశాఖలో ఆరాధన TV
రెండో వార్షికోత్సవం 8లో
వాగ్దానాల్లో ముందంజ!
నేరవేర్చుటలో వెనుకంజ?





**లోకోక్తి : ప్రపంచంలో అందరూ మనసారా కోరుకునేది 'విలువ' అని 'భారతప్రజాస్వామ్య వ్యవస్థ' నిరూపించింది. -బిల్‌క్లింటన్**






# మనోవేధనే... నివేదనగా!



అవసరం ఎంతైనా ఉంది. అపుడే సమస్యేదైనా పరిష్కారం సుళువౌతుంది. ఇది అందరికీ తెల్సిందే. ఆచరణలో చూపేందుకే కుదరనట్లుంది. అందుకు ఎవరికేం అడ్డొస్తుందో ఎవరికి వారే ఆలోచించుకోవాలి. ఆ అడ్డుతొలగేరోజు నేడే కావాలన్నది రాష్ట్రంలో ప్రతిప్రాంత ప్రజల్లోనూగల బలమైన కోరిక. ఆ కోరిక తీరితే ఆరోజే తెలుగువారు కలిసున్నా, వీడినా 'మనం' అనుకునే రోజవుతుంది. ఒక అవయవానికి

రాష్ట్రంలో జరుగుతున్న ఈ పరిణామాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పనలవిగావు. అక్షర క్రమంలో ముందున్న మన రాష్ట్రం.. అభివృద్ధిలోనూ మున్ముందుకెళ్తున్న సమయాన ఇట్టి పరిస్థితులేర్పడుట దురదృష్టకరం. రాష్ట్రం విడిపోవుట, కలిసుండుట అన్నది ఎప్పటికి తేలేను? ప్రజల్లో ఇంతకముందు సామాన్యంగా ఉన్న ప్రాంతీయవాదం రానురాను బలపడుతుంది. ఇదిలాగే కొనసాగితే కడకు తెలుగువారు తెలుగువారినే ద్వేషించుకొనే స్థాయికి వెళ్తుందేమోనన్న భయం ప్రజల్లో కలుగుతోంది. ఇప్పటికే అలాంటి ద్వేషం అక్కడక్కడా కన్పడుతూనే ఉంది. అది ముదరకముందే 'మనం' అనుకోవాల్సిన ఇబ్బందైతే మొత్తం శరీరానికి బాధేకదా. అలాగే తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాల వల్ల రాష్ట్రమంతా ఆ బాధే అనుభవిస్తుందన్నది సత్యదూరంకాదు. 'ఇది ప్రజలమనోవేదన.. అందుకే మా ఈ నివేదన'. స్వీకరిస్తారుకదూ! (ఈ విషయమై క్రైస్తవనాడు తన పాఠకులను ప్రార్థించమని కోరుతుంది.)

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటిపేజీ తరువాయి...)

పొందేందుకు అర్హులే. అందుకు వారు చేయాల్సిందేంటన్న సందేహమున్నవారు కేవలం వారి హృదయపూర్వకంగా నోటితో ఆయన్ను వేడితే చాలంటుంది బైబిలు. మనుష్యులు పాపాల నుండి రక్షింపబడుట ఇంత సులువా అన్పించుట లేదూ! సుళేవే సువూ!! ధనంగాని, బంగారం గాని,బలులుగాని, సమర్పించ నవసరం లేదు. శరీరాన్ని కష్టపెట్టే ఎటువంటి విధులూ ఆచరించ నవసరం లేదు. ఇప్పుడాలోచించండి! యేసుక్రీస్తు ఇచ్చు రక్షణ ఎంత సులువో. అది జనులకెంత దగ్గరగా ఉందో. ఇంత దగ్గరగా నున్న రక్షణ దేవుని ఉచిత కృప మాత్రమే. యేసుకి తమ హృదయాన్నిచ్చి మనస్సుమారిన వారిని లోకం మతస్థులనవచ్చు గాక! దేవునిదే మతం? ఆలోచించాలి. మతాలు మనుష్యులు ఏర్పరచుకొన్నవే గాని దేవుడేర్పరచినట్లు ఏ ఆధ్యాత్మిక వేత్తా చెప్పలేడు. ఒకవేళ కొందరు చెప్పినా నిరూపించలేరు. కాబట్టి యేసుక్రీస్తును నమ్ముట కేవలం హృదయం ఆయనకు అర్పించుటే. అలా యేసుకు హృదయాన్ని అర్పించినవారు మారుమనస్సు పొంది, అప్పటి వరకు తమ జీవితంలో చేయని అనేక నూతన క్రియలు చేయుట లోకంలో ఎందరో చూడగలుగుతున్నారు. ఇట్టి సాక్ష్యం క్రీస్తుని అంగీకరించి, అనుసరించే క్రైస్తవులందరి జీవితాల్లోనూ కనపడాలి. అట్టివారే క్రైస్తవులు. అది యేసు ద్వారా దేవుడు వారి యెడల చూపు చున్న ప్రేమకు సాక్ష్యం. అట్టి సాక్షులుగా ఉంటూ మేము లోకానికి అందరికీ తండ్రియైన దేవున్ని,ఆయన కుమారుడే గాక మా రక్షకుడైన యేసుక్రీస్తుని ప్రకటిస్తున్నాం. ఇది ఆయన మాకిచ్చిన ఆజ్ఞ. నెరవేర్చుట ఆయన శిష్యుల పని.

(మిగతా వచ్చే సంచికలో)

❑ పావురము పరిశుద్ధాత్మ దేవుడా? అలా చెప్పేవారికి, చూపేవారికి బుద్ధిజ్ఞానం ఉందంటారా? త్వరలో...

# అస్తవ్యస్థాంధ్రప్రదేశ్!

రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. పరిస్థితులు అస్తవ్యస్థంగా మారాయి. తత్ఫలితం? అభివృద్ధి కుంటుపడింది. తిరోగమనం దిశగా రాష్ట్రం బహుజోరుగా వెళ్తోంది. అందుక్కారణం ఎవరో ఒకరని చెప్పుట సులువే. దానివల్ల ఎవరికేం ఒనగూడదు. ప్రజలు రాష్ట్రమంతా తిరిగే పరిస్థితిలేదు. ఏరోజు ఎక్కడ బందో ఎరుగకున్నారు. మన పరిస్థితే ఇలా ఉంటే ఈ రాష్ట్రాభివృద్ధికి దోహదపడే పరిశ్రమలను స్థాపించేందుకు వచ్చే వారి పరిస్థితేంటి? వారికి మనపై భరోసా ఎలా కలుగుతుంది? అభివృద్ధి కుంటుపడితే నష్టపోయేది మన తరమే కాదు భావితరం కూడా. రాష్ట్రంలో ఈ స్థితి మారాలి. నాయకుల్లో అవగాహన రావాలి. అందరిలోను మార్పురావాలి. అందుకు ప్రతివ్యక్తి తన్ను తాను విమర్శించుకోవాలి. వ్యక్తి ద్వారా కుటుంబం, కుటుంబం ద్వారా ప్రాంతం, అలా అలా రాష్ట్రం, తద్వారా దేశం సుభిక్షమవక మానదు. మనదేశం అనేకులకు మాదిరికరంగా కన్పడాలి. అందుకు గతచరిత్ర నెమరువేస్తూ చెప్పుకుంటే చాలదు. భవిష్యత్ ఆలోచనలు వర్తమానంలో అమలు పర్చాలి. అపుడే మన తరమే కాదు గాని భావితరాలూ మహోన్నతస్థితిని అనుభవించగలవు. అట్టి మార్పుకు నాంది మన రాష్ట్రం నుంచే మొదలైయ్యేందుకు ఇకపైనైనా అందరూ కలసిమెలసి ప్రతిసమస్యా సామరస్యపూర్వంగా పరిష్కరించుకోవాలని ఆశిద్దాం.. అట్టి పరిస్థితులు మన రాష్ట్రంలో ఇప్పుడే కన్పడాలని కోరుదాం. అందుకు మనం చేయగలిగింది చేస్తూ దేవుని ప్రార్థిద్దాం. దేవుడు మన రాష్ట్రం యెడల తన ప్రేమను, కృపను మరింత చూపాలని మనసార వేడుదాం. పాఠకులూ! మీరు కూడా ఈ ప్రార్థనలో ఏకీభవించాలని విజ్ఞాపన చేస్తున్నాం.

-ఎడిటర్

## అవునా? కాదా?

# హక్కులు కావాలని క్రైస్తవులనరు!

క్రైస్తవ్యమన్నది హృదయానికి, మనస్సుకు సంబంధించినది. పరలోకానికి చేర్చేది. అంతేగాని కొన్నాళ్లు జీవించే నరలోకంలో హక్కులు కోరేందుకు కాదన్నదిఎరగాలి. మనకు కొన్ని హక్కులు ఇక్కడ కావాలంటూ రోడ్డెక్కామంటే... అవి మనకు లేనట్లేగదా! అంటే దానర్థం వాటిని దేవుడు మనకు ఇవ్వలేదని భావించుటకాదా? మనకేది అవసరమో ఇవ్వలేని దేవునినా మనం కలిగున్నాం? ఆలోచించాలి. అనేకులకు ఆ హక్కులులేవంటే వారు దేవుని నీతిని రాజ్యమును 'ముందు' వెదకమన్న దేవుని మాటను లక్ష్యపెట్టనివారే. దేవుని వాక్యాన్ని లక్ష్యపెట్టనివారిని దేవుడు అలక్ష్యము చేస్తారన్నది... అవునా! కాదా!!

( మరికొంత వచ్చే సంచికలో)



ప్రభువు కృపనుబట్టి క్రైస్తవనాడు ఆధ్యాత్మిక పక్ష పత్రిక 6వ సంవత్సరంలో ప్రవేశించిన ఈ శుభసంధర్భమున ఇవియే మా శుభాకాంక్షలు. ఇంకా ఈ పేపరు అభివృద్ధి పరచబడుతుందని నా ప్రగాఢ విశ్వాసము

**అపొస్తులుడు యనమల ఐజక్**
**యం.వి.పి. కోలని, విశాఖ**

భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు. క్రైస్తవుడే కానివాడు క్రీస్తును ఎలా బోధించగలడు? అట్టివారి బోధలు వింటూ వారినే వెంబడించువారు అట్టివారే కాగలరు. ఎవరికీ కుటుంబ సాక్ష్యాలుండవు. మీరు వెంబడించే వారి సాక్ష్యం 'లోకంలో' ఎలాగుందో జాగ్రత్తగా చూచుకోండి. యేసుక్రీస్తును మాత్రమే అనుసరించండి. - బ్రదర్ వైకెయార్

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

### గమనిక

(6x15 cm మధ్యపేజీల్లో) క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యాపన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

ALL WALL & FLOOR TILES


SANITARY WARE



#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

★ వాడు తలంచిన చేటు వాని నెత్తిమీదకే వచ్చును

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 6 సంచిక : 3 1-15 అక్టోబర్ 2011

★ ★ ★

# తోడు

**జీ**వితంలో ప్రతి వారికి ఓ తోడు తప్పని సరి. ఇది కాదనలేని నిజం. ఆ తోడు ఎవరైనా కావొచ్చు. ఏదైనా కావొచ్చు. ఆయా వ్యక్తుల ఆలోచనా విధానాన్ని బట్టి తోడులు మారొచ్చు. ఈ మధ్యకాలంలోనైతే అనేకులకు సెల్ఫోనే తోడంటే ఆశ్చర్యంలేదు. మనిషి గర్భంలో పడిన దగ్గర నుంచి కాటికి పోయేవరకు తోడున్నవారు, తోడ్కొనిపోయే వారితో మమేకమైన జీవితాన్ని కలిగుంటాడు. ఆ జీవితం ఓ క్రమంలో అనేకులకు మాదిరి చూపేదిగా ఉండాలంటే విచక్షణా జ్ఞానం తప్పని సరి. తద్వారానే ఆలోచన ఉంటుంది. అదే తమకో మంచి తోడుని చూపుతుంది. భర్తకు భార్యతోడు, భార్యకు భర్తతోడు అన్నది పాతమాటే. మారుతున్న కాలాన్ని బట్టి తోడుకు అర్థాలూ, పరమార్థాలు మారుతున్నాయన్నది చూస్తున్నదే. ఊహ వచ్చినప్పటి నుంచి తమకు తోడుగా తల్లిదండ్రుల ప్రేమాప్యాతలను పొందే బిడ్డలు ధన్యులు. బాల్యం నుంచే దైవభక్తితోబాటు గ్రంథం ద్వారా దేవుని ఎరుగుటన్నది తోడుగా గలవారు మరి ధన్యులు. అట్టివారు దేవుని తమకు తోడుగా కలిగుంటారు. దేవుని ఎరుగుటకు దైవ గ్రంథాన్ని నిరంతరం చదివి ధ్యానించు వారికి దేవుడే తోడు. ఇది బైబిలిచ్చిన భరోసా. గ్రంథం ద్వారా దేవుని ఎరుగనివారే మూఢభక్తి కన్పరుస్తారు. మూఢభక్తి విచక్షనను పోగొడుతుంది. బిడ్డలు భావిజీవితమంతా సుఖసంతోషానందాలతో జీవించాలని కోరుకున్న తల్లిదండ్రులు వారికి దేవుని మార్గాలు తెలపాలి. వారికి గ్రంథపఠనం తప్పనిసరి చేయాలి. వారి ప్రశ్నలకు సహేతుకంగా సమాధానా లిచ్చేందుకు ముందు తల్లిదండ్రులే దేవుని గూర్చి తెలుసుకోవాలి. అలా పెంచిన ప్రతి వారి బిడ్డలు లోకంలో ప్రేమామూర్తులుగా పెరుగుతూ సమాజానికి మేలుకరంగా, అనేకులకు తామే తోడుగా ఉంటారన్నది ఆధ్యాత్మికులకున్న బలమైన నమ్మకం.ఏ తోడులేనివారికి దేవుడే తోడు అన్నది మనం చిన్నప్పటినుంచి వింటున్నదే. ఏ తోడు లేనివారికే కాదు **దేవుడు అందరికీ తోడు** అన్నదే ప్రతివారి నినాదం కావాలి. ఏమంటారు?

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

# మనిషి పుట్టుక కోతి నుండా?



– వై.ఎల్. రవిరాజు

**★ నరుని హృదయములో ఆలోచనలు అనేకములుగా పుట్టును యెహోవాయొక్క తీర్మానమే స్థిరము.**

ఇప్పటి వరకు ప్రపంచంలో జరిగిన పరిశోధనల్లో ముఖ్యమైన వివాదాస్పద పరిశోధన 'మనిషి కోతినుండి పుట్టాడని'. దీనిని ప్రతిపాదించినది డార్విన్ అని తెలిసిందే. డార్విన్ ప్రతిపాదించిన ఈ సిద్దాంతాన్ని కొంతమంది తప్పని, మరికొందరు నిజమని చెప్పుట వింటున్నాం. కొంతమంది పరిశోధకులు ఈ ప్రతిపాదనను మొదట్లో అంగీకరించక పోయినా, కాలక్రమేనా అంగీకరించారు. ఆ పద్దతుల్లో మరికొన్ని పరిశోధనలు చేసి వాటిని బలపరిచినవారు ఉన్నారు. గాని ఇప్పటి వరకు మనిషి పుట్టుక ఎలా జరిగిందనే అంశంపై పరిశోధనలు జరుగుతునే ఉంటున్నాయి. ఈ మధ్యే శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలో తెలిసిన విషయమేంటంటే మనిషి పుట్టుక కోతినుంచి కాదని! ఆ వివరణేంటో ఒకసారి చూద్దాం....

44 లక్షల సంవత్సరాల పురాతనమైన మానవ అస్తిపంజరాన్ని కనుగొనటంతో ఇప్పటి ఇథియోపియాలో ఆకాలంలోనే ఆదిమానవులు సంచరించారని పరి శోధకులు విశ్వసిస్తున్నారట. ఇప్పటి వరకు దొరికిన ఆధారాలతో మానవ పరిణామ సిద్ధాంతాలన్నింటినీ తిరగరాయాల్సి ఉంటుందని కెంట్ యూనివర్సిటీకి చెందిన ప్రముఖ ఆంత్రపాలజిస్ట్ సీ ఒవెన్ లవ్జోయ్ అన్నారు. ప్రస్తుతం దొరికిన అస్తిపంజరం చింపాజీలకు, మానవులకు మూలమైన జీవి కాదని చెబుతున్నారు. అందువల్ల మానవులు ఎవరి నుంచి ఉద్భవించారో తెలుసుకోవడానికి ఇది ఒక ఆధారం కావచ్చునని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఏప్లు, మానవులు దాదాపు 60 లక్షల సంవత్సరాల క్రితమే పుట్టి ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. మానవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన డార్విన్ కూడా మానవులకు, ఏప్లకు ఉన్న ఉమ్మడి మూలాల గురించి స్పష్టంగా చెప్పలేదు. చూసారా మనిషిమీద జరుగుతున్న ఈ సుదీర్ఘ పరిశోధనలో నిజాన్ని కనుక్కోలేకపోయారు గాని దొరికిన అస్తిపంజారాలపై పరిశోధనలు చేసి ఎవరికి తోచినట్లు వారు వివరిస్తున్నారు. అంటే మనిషి అంత కష్టపడి ఎక్కడికెక్కడికో వెళ్లి పరిశోధనలు చేస్తూ వాటి ద్వారా కనుగొన్న విషయాలే రోజుకొక నిజాన్ని చెబుతున్నాయి! స్థిరమైన మాట ఏ ఒక్కరూ చెప్ప లేకపోతున్నారు. వారు చేసిన పరిశోధనలు వారికే నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. కాలాలు మారుతున్న కొలది కొత్త కొత్త సిద్దాంతాలు, ప్రతిపాదనలు వస్తున్నాయి, వస్తూనే ఉంటాయి. అవైనా స్థిరంగా ఉంటాయా అంటే వాటకి కూడా విశ్వసనీయత ఉండకపోవచ్చని భావించే అవకాశమే ఎక్కువగా ఉంటుందనుట నిర్వివాదాంశం. మేథావులుగా పరిగణింపబడే శాస్త్రజ్ఞుల మాటల్లోనే ఇన్ని మార్పులుంటే ఇక సామాన్యుల మాటలు ఎలా నమ్మగలం? ఈ విషయమై బైబిలునందు ఉన్న చక్కని వివరణ చూసి దేవుని మహిమపరుద్దాం.

**★ మనుష్యులను నమ్ముకొనుటకంటే యెహోవాను ఆశ్రయించుట మేలు**

చూసారా మనుష్యులను నమ్ముటకంటే దేవున్ని నమ్మటమే మేలని బైబిలు సాక్ష్యమిస్తుంది. ఎందుకంటే "దేవునిది ఒకే మాట' ఆయనెన్నడూ మాట మార్చని వారు. ఆయన వాక్యమే సత్యము. నాటినుండి ఏనాటి వారకైనా మార్పు లేనిదావాక్యమే సుమా! అలాగే దేవుడు మాటిస్తే ఆమాట మరెప్పటికి తప్పనివారు. కాబట్టి లేఖన సత్యమేమంటుందో చూద్దాం.

**★ దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను**

చూసారా! దేవుడు ఎంత స్పష్టంగా సామాన్యులకు సహితం అర్థమైయేట్లు వ్రాయించారో. శాస్త్రవేత్తలు ఎన్ని పరిశోధనలు చేసినా ఎంత ప్రయాసపడినా చివరకు దేవుని మాటకే రాకతప్పదు. ఈ విషయం ఇప్పటికే అనేకమైన వాటి విషయాల్లో నిరూపణయింది. ఎందుకంటే ఆ దేవుడు చేసిన వారే కదా వీరంతా. దేవుని జ్ఞానాన్ని, ఔన్నత్యాన్ని నిరూపించుటకు ఇలాంటి పరిశోధనలు జరుగుతూనే ఉంటాయి, ఉండాలి కూడా. అప్పుడే దేవుని మాటలు ఎంత నిజమో లోకానికి వెల్లడవుతాయి. వారి పరిశోధనల బట్టి బైబిల్లో ఉన్న లేఖనాలు నిరూపించుటకే వాటిని దేవుడు వారికి బయల్పరుస్తున్నారని మనం గ్రహించాలి. బయల్పడుతున్న విషయాల్ని బట్టి బైబిలు దేవుని జ్ఞానగ్రంథమని అందరూ గ్రహించుటకు అవకాశముంది. కాబట్టి లేఖనాల్ని మనం ప్రకటించాలి. తద్వారా బైబిలు మత గ్రంథం కాదని, దేవుని జ్ఞానాన్ని తెలిపే దివ్య గ్రంథమని భావించగలరు. దాన్నిబట్టే మనం దేవునికి మహిమను తీసుకురాగలం.

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200/-. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్మేకింగ్ & డిజైనింగ్: వై.ఎల్. రవిరాజు

## చాకిరేవు

-ఎడిటర్

# పనికి మాలిన రీసెర్చ్‌లు

దేవుడు అందరివారు. అలాగే ఆయన తన్ను గూర్చి అందరికీ తెలియజేసేందుకు ఓ బైబిలు నిచ్చారు. అత్యధికులు ఆ బైబిలునే కలిగున్నారు. దాన్ని బట్టే ఆయన్నెరగొచ్చు. మనలో అనేకులు తామేదో జ్ఞానులమైనట్లు భ్రమపడుతూ రకరకాల తర్జుమాలున్న బైబిల్లు కొంటున్నారు. ఆయా తర్జుమాలను గుడ్డిగా నమ్ముతూ పనికి మాలిన రీసెర్చ్‌లు వెలుగబెడుతున్నారు. తమ జీవితకాలంలో సువార్త చేయాల్సిన, అనేకుల అవసరాల్లో పాలుపంచుకోవాల్సిన సమయాన్ని, ధనాన్ని వృధా చేస్తున్నారు. తద్వారా తమ జీవితాలనే గుర్తింపు లేని, అనేకుల అవసరాలు తీర్చలేని జీవితంగా మలచుకొంటున్నారు. ఇది బైబిలుకు విరుద్దం. కాబట్టే అట్టి వారికి కుటుంబసాక్ష్యాలుండవు. కుటుంబంలో శాంతి సమాధానాలుండవు. చెట్టుకొకరు పుట్టకొకరుగా విడిపోతుంటారు. బ్రతుకును వెళ్లదీస్తుంటారు. క్రైస్తవజీవితమంటే....? మన వెలుగును మనమే ప్రకాశింపజేసుకోవాలి. ఇది ప్రభువే పలికిన మాట. హెచ్చరిక కూడాను.

వెలుగు ప్రకాశించాలంటే శక్తిని నింపుకోవాలి. ఆ శక్తి దేవుడే. అంటే వాక్యమే. ఆ వాక్యమే మనల్ని నడిపిస్తుంది.. ఘనపరుస్తుంది.. బలపరుస్తుంది.. మనలో నుండి ప్రకాశిస్తుంది. ఆ వెలుగు ఇతరులకు స్పష్టంగా కన్పిస్తుంది. వెలుగు యొద్దకే ఎవరైనా ఆకర్షింపబడతారు. 'జీవితకాలమంతా' వృధాచేసుకొంటూ, రకరకాల తర్జుమాలతో లభించు బైబిల్లుకొంటూ, రీసెర్చిల పేరిట కాలాన్ని దుర్వినియోగపరచుకోరాదని గ్రహించాలి.

దేవుడు అందరికీ అందుబాటులో ఉంచిన బైబిలు చదివి గ్రహించి ఆచరణలో చూపాలి. అది చాలు. ధనం విస్తరిస్తున్న కొలదీ, ఎవడి బుర్రలోకి వచ్చిన ఆలోచనలతో వాడిష్టప్రకారం తర్జుమా అయ్యే పుస్తకాలే దేవుని గొప్పగా తెలుపుతాయన్న భ్రమను అనేకులు కలిగున్నారు. దాన్ని వీడాలి.

అధికముగా 'పుస్తకాలు' రచించబడుతాయని, వాటిని చదువుట 'దేహానికి' 'ఆయాసకరమే'నని బైబిల్లో దేవుడు స్పష్టంగా వ్రాయించారు. మీదేహాన్ని విస్తారమైన విద్యాభ్యాసంతో ఆయాసపరచుకోకండి. 'మహోన్నతుని' విద్య ఎరిగేందుకు నిరంతరం శ్రమించండి. అందుకు అందరికీ అందుభాటులోనున్న బైబిలు, రిఫరెన్సు బైబిలుచాలన్నది బైబిలు బోధకులెందరో చెబుతూనే ఉన్నారు.

దేవుని మాటలు మన హృదయంలో నిండుతున్న కొలదీ మన బ్రతుకులు లోకాన ఫలిస్తాయన్నది నిర్వివాదం. మన 'కుటుంబాలు' బహుగా ఫలించాలి. ఆ ఫలాలు ఇతరులకు కన్పడాలి. అనేకులకు ఉపయోగపడాలి. అపుడే మన ద్వారా తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు వారికి మహిమ. దేవుని వాక్యాసక్తుల వెలుగు లోకాన దినదినం ప్రకాశిస్తుందని గ్రహించాలి.

**బీదలనుంచి గొప్పోళ్ల వరకు అందరికీ అందుబాటులోనున్న బైబిల్లో దేవుని ఎరుగలేని వారెందరో! అట్టివారికి ఎంతో ఖరీదుగల రకరకాల తర్జుమాల బైబిల్లు ఎందుకు? ఖరీదును బట్టి బైబిల్లో దేవుని ఉద్దేశ్యాలు మారుతాయా? దేవుని ఉద్ధేశ్యం అందరికి అందుబాటులో ఉంటుందా? లేక ఎంతో ఖరీదు గల రకరకాల తర్జుమాల బైబిల్లో ఉంటుందా? ఏ బైబిల్ నమ్మాలో అట్టివారే చెప్పాలి. వారివల్ల విశ్వాసుల్లో గలిబిలి కలగక మానదు. ఇది అనేకమంది కాపర్ల ఆవేదన. కాబట్టి అట్టివారు గలిబిలికి విశ్వాసులను గురిచేయరాదని కోరుతున్నారెందరో. వారి కోరిక తీరేదెన్నడో? - బ్రదర్ వైకెయార్.**

బైబిలుపై సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే కార్యాలయానికి ఓ ఉత్తరం వ్రాయండి. వాటికి జవాబులు క్రైస్తవనాడులో ఇస్తాం. తద్వారా ఆయా జవాబులు మీరు ఎరుగుటయే గాక మరనేకులు ఎరిగేందుకు మీరో కారణం కాగలరు.

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

గమనిక: 'క్రైస్తవనాడు' ప్రత్యేకపంచిక వల్ల సమయభావం ఏర్పడి సెప్టెంబర్ రెండో సంచిక పాఠకులకు అందించలేకపోయామని తెలుపుతున్నాం. ఆ లోటు పాఠకులకు లేకుండా తదుపరి సంచికల్లో పేజీలను కలిపుట వల్ల తీర్చగలమని మనవి చేస్తున్నాం. పాఠకులు ఎప్పటి వలే సహకరించగలరని కోరుతున్నాం. -ఎడిటర్

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## ఆల్ క్రిస్టియన్ రైట్సు క్రైస్తవ్యానికి ఏమి చేస్తుంది? ఎలా చేస్తుంది?



పాస్టర్ క. సుందర్ రాజు

ఈ సంస్థ గూర్చి కొన్ని విషయాలు మీరు గ్రహించాలి. సభ్యత్వమును మీరు స్వీకరించే ముందు తెలుసుకోవలసిన ప్రధాన అంశములు ఏమిటంటే మీరు సభ్యులుగా చేరడానికి

1.ఒక రూపాయి కట్టి మా రశీదు మీ దగ్గర వుంచుకోండి. ఎలాంటి డోనేషన్లు, ఎవరైనా వ్యర్థముగా మా పర్మిషన్ లేకుండా మిమ్మును అడిగితే మీరు ఇవ్వకూడదు.

2.మీరు జిల్లా బాడీలో గాని, మండల కమిటీలో గాని నాయకత్వము కోరితే ఆ నాయకత్వమును 100 రూపాయలు చెల్లించి స్టేట్ ప్రెసిడెంట్ నుండి ఒక రశీదు, ఒక సర్టిఫికెట్ మీకివ్వబడుతుంది. అనంతరం మీరు ఆ జిల్లాకు గాని, ఆ మండలానికి గాని నాయకులుగా ఈ సంస్థ తరపున పనిచేయుటకు ఆ ప్రాంతాని మా చేతనైన ప్రతి సహాయ సహకారాలను మీరుపొందుకొనుటకు అర్హులవుతారు. మీరు ఆల్ క్రీష్టియన్ రైట్సు సత్యాగ్రహి కమిటీలో గ్రామీణ స్థాయి నుండి మండలం, మండల స్థాయి నుండి జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్రం, రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ఒక సంబంధం కలిగి పని చేయవలసి వస్తుంది. అట్టి అదికారము కలిగి మీకు, మీ ప్రాంతాలకు నాయకత్వం వహించాలి. మీరు చేయు ప్రతి కార్యము ప్రేమతో చేయాలి. 1కొరింధి16:14 ప్రకారం పరిశుద్ధ గ్రంథ లేఖనాలకు, భారత రాజ్యాంగానికి విరోధముగా మీరు ఏ కార్యము చేయకూడదు. కొంతకాలము కొందరు అనుభవజ్ఞులతో కలిసి పనిచేయడం మంచిది. వివేకము కలిగి పని చేయాలి. మీ సోంత పైకమును ఈ సంస్థ తరపున ఖర్చు పెట్టాలని అనుకున్నా అది ప్రయోజనమో, కాదో గుర్తించాలి. ప్రతి సమాచారము అది మంచిదైనా, చెడ్డదైనా నిత్యము కేంద్ర కమిటీకి తెలియజేయాలి. ఐక్యతకు సహకరించాలి. దేవుని కృపాతలాంతులు కలిగిన సేవకులు అన్ని ప్రాంతాలకు వెల్లాలి. పనిచెయ్యాలి. దేవుని రెండవ రాకడకు సంఘబేధము లేకుండా ఆత్మలను సిద్ధపరచాలి. అన్ని సంస్థలతో సమాధానంగా వుండాలి. అంగీకరించని వారిని బలవంతము చేయకూడదు. ఎవరొచ్చినా, రాకున్నా,ఇచ్చినా, ఇవ్వకున్నా, అందరికీ సమానంగా మేలుచేసే పాత్రమీది కావాలి.

న్యాయసలహా మరియు సమాచారాన్ని రాబట్టుకోవడాన్ని ప్రసార శాఖ, సమాచార హక్కు చట్టం 2009గా పిలుస్తారు. మైనారిటీలకు గల ప్రభుత్వ స్కీములను భారతదేశ పౌరులుగా రాజ్యాంగములోని ఆర్టివల్ 19 వాక్ స్వాతంత్ర్యము గల దేశములో హక్కు చట్టం ద్వారా ఏ సమాచారమునైనా రాబట్టుకోవడం కొరకు సర్వాధికారం గల పౌరులము మనము. ప్రభుత్వ యంత్రాంగములో ఉన్న హక్కులు అధికారాలు రాయితీలు ఏవి? అని తెలుసుకున్న మనము స్వచ్ఛమైన పోరాట పటిమతో ముందుకు సాగడం శ్రేయస్కరం. సమాచార విషయములు మీరు బాగుగా గ్రహించేట్లు ఈ భాగమును రెండు మూడు సార్లు బాగా చదివి గ్రహించండి. అందుకు గాను క్రింద ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని సూచిస్తున్నాము. ఉదాహరణకు ఒక పౌరుడు ఒక స్థలము కొరకై యమ్.అర్.ఒ. కార్యాలయానికి వెళ్ళి, అర్జీరూపంలో తన వినతి పత్రము ద్వారా తెలియజేస్తాడు. యమ్.అర్.ఒ. గారు, కలెక్టర్ గారికి పంపారని చెబుతారు. కలెక్టర్ గారిని వెళ్ళి కలిసినప్పుడు డి.అర్.డి.ఓ. గారికి పంపామంటారు. డి.అర్.డి.ఓ.ని వెళ్ళి అడిగినప్పుడు వి.ఇ.ఓ.కు పంపినామంటారు. వి.ఇ.ఓ. గారు ఆగ్రామ స్థలమునకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేది లేదంటారు. పై అధికారులు నో-అబ్జక్షన్ సర్టిఫికెట్టు తీసుకొని రమ్మని అన్నప్పుడు ఆ గ్రామీణ ప్రజలు అభ్యంతర కారణాన అడిగిన స్థలము మనకు రాకుండా కొన్ని అవాంతర కారణముల వలన వెనుకకు తిరిగి రావలసి వస్తుంది. సమాచార విలువ మీకు తెలియాలంటే ఒక సులభమైన విషయము మీ దృష్టికి తీసుకొని వస్తున్నాము. పై భాగములో గోరంత కొండంత అయింది. అయితే ఇప్పుడు మనము కొండంతను, గోరంతగా చేసుకోవాలంటే క్రింది వాటిలో మేము ఇచ్చే సులభమైన ఆలోచన తీసుకుని ముందుకు సాగాలి. ఉదాహరణకు మన నియోజక వర్గంలో వున్న ఎమ్.ఎల్.ఎ.గారు కావచ్చు, యమ్.పి.గారు కావచ్చు, మంత్రి గారు కావచ్చు వారిని మనందరము ఓటు వేసి గెలిపించి విలువైన సీట్లలో కూర్చోబెట్టినాము. కనుక మొదట వినతి పత్రాన్ని మన నియోజక వర్గంలో ఉన్న నాయకుడికి సమర్పించాలి. అన్ని ఆఫీసులకు సంబంధించిన విషయం వారి దగ్గరే వుంటుంది కనుక వారి ద్వారా సర్వేయర్‌ను పిలవాలన్నా మన నియోజక వర్గంలో ఉన్న నాయకుని ద్వారానే సులభంగా ఈ పనులు పూర్తవుతాయి. పైన తెలియ చేసిన పద్ధతిలో మీరు తెలియజేస్తే సంవత్సరాలలో జరగని అట్టి కార్యాలే గంటలలో జరిగిపోతాయి. ఈలాగున అడుగుడీ మీకివ్వబడును తట్టుడి మీకు తీయబడును అని మన ప్రభువు చెప్పిన నీతినే ప్రభుత్వాలు కూడా పాటిస్తున్నాయని గ్రహించండి. మొదట పేర్కొన్న పద్ధతిలో అడిగినట్లు మనం అడిగితే కొన్ని సంవత్సరాల వరకూ కూడా మన పనులు జరగవు.

**"జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనార్టీలకు గల వివిధ పథకాలు"**

వాటి ద్వారా మనకు కలిగే లబ్ధి ఏంటి? తదుపరి సంచికల్లో చదవండి?

**నమ్మాలి మీరు..!**

## స్వస్థత వరాలున్నాయన్న వారి శరీరాలే రోగాల నిలయాలు?

మనవలన ఎటువంటి అద్భుత కార్యములనైనా దేవుడు చేయించగలరు. అయితే ఆ మహిమ, ఘనతలు ఆయనకే ఆపాదించాలి. అందుకు విరుద్ధంగా అనేకులు తామేదో గొప్ప స్వస్థతా వరములు గలవారమని ప్రకటించుకుంటుంటారు. అది దైవ ద్రోహం. కాబట్టే అట్టివారెందరో రోగాలపాలై 'పోతున్నారు'. దేవుని మహిమను దొంగిలించు ప్రతివారూ శాపగ్రస్తులై నశించిపోవుట ఖాయం. బైబిల్లో యేసు శిష్యులు ఓ వ్యక్తికి నడక నిచ్చారు. ఆ వ్యక్తి లేచి నడుస్తూ దేవుని మహిమపరచాడు. ఆ సమయాన యేసు శిష్యులు మాట్లాడిన మాటలే మనకు మాదిరి కావాలి.

★ మా స్వశక్తి చేతనైనను భక్తిచేతనైనను నడవను వీనికి బలమిచ్చినట్టుగా మీరెందుకు మా తట్టు తేరి చూచుచున్నారు? అబ్రహాము ఇస్సాకు యాకోబు అను వారి దేవుడు, అనగా మన పితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమపరచియున్నాడు..... 'ఆయన' నామమందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగియున్న 'వీనిని' బలపరచెను: ఆయన వలన కలిగిన విశ్వాసమే **"మీ అందరి యెదుట"** వీనికి సర్వాంగపుష్టి కలుగజేసెను.

**ఆచరించాలి మరి..!**

విజయనగరంలో

## ఎం.ఎల్.ఎ. శ్రీమతి క్రిస్టినా లాజరస్ ముఖ్య అతిథిగా యు.ఎన్. ఉమెన్స్ డే సెంటినరీ సెలబ్రేషన్స్ - 2011

అక్టోబర్ 4, విజయనగరం : 'సంఘమిత్ర' డా. ఆర్.ఎస్. జాన్, శ్రీమతి ఆశాజాన్, సిమ్స్ బాప్టిస్టు సంఘ సభ్యులు 'యు.ఎన్. ఉమెన్స్ డే సెంటినరీ సెలబ్రేషన్స్ - 2011' ఘనంగా నిర్వహించారు. పరిసర జిల్లాల సంఘాల నుండి అనేకమంది స్త్రీలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నుంచి ఎం.ఎల్.ఎ. శ్రీమతి క్రిస్టినా లాజరస్ వచ్చారు. విశాఖ నుంచి డా.విజయాచిత్రాంజన్, పాస్టర్ సాంసన్ తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణ వివరాలు తదుపరి సంచికలో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం.






తూ.గో. జిల్లా, బిక్కవోలులో

అక్టోబర్ 7


## చర్చ్ ఆఫ్ క్రైస్ట్
## స్కిన్నర్స్ గార్డెన్ బైబిల్ స్కూల్ గ్రాడ్యుయేషన్

బ్రదర్ జాషువా గూటం, కవితా గూటంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బిక్కవోలు స్కిన్నర్స్ గార్డెన్ బైబిల్ స్కూల్ డైరెక్టర్ బ్రదర్ సామ్యూల్ రాజు మరియు వారి కుమారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపూర్ణ వివరాలు తదుపరి సంచికలో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం.

చిత్రమాలిక




బ్రదర్ జాన్ డీన్
బిక్కవోలు


బ్రదర్ లాజరస్
హైదరాబాద్




బ్రదర్ జాషువా గూటం (కాకినాడ)
బ్రదర్ సామ్యూల్ రాజు (బిక్కవోలు)



ప్రసంగిస్తున్న బ్రదర్ జాషువా గూటం (కాకినాడ), వేదికపై సిస్టర్ కవితాగూటం, గ్రాడ్యుయేషన్ విద్యార్థినులు

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ ప్రపంచంలోని అతి వెడల్పైన రోడ్డుగా గిన్నిస్ బుక్ ఎక్కింది బ్రెజిల్‌లోని మాన్యుమెంటల్ యాక్సిస్. దీని వెడల్పు ఎంతంటే 160 కార్లు పక్కపక్కనే ప్రయాణించగలవు.



❖ ఈజిప్ట్‌లో 3000 ఏళ్ల క్రితం మనిషి సగటు ఆయుష్షు 30 ఏళ్లే. అందుకు దేవతల శాపమే కారణం అనుకునేవారు.

❖ మస్కిటో రిపెల్లెంట్స్ ఎలా పనిచేస్తాయంటే దోమలలోని వాసనపీల్చే శక్తిని నశింప చేస్తాయి. అందువల్ల వాటికి మనుషులు ఎక్కడున్నారో తెలియదు.



❖ ఒక ఆవు తన జీవితకాలంలో సుమారు 20వేల గ్లాసుల పాలు ఇస్తుంది.

❖ ఇథియోపియాలోని జాంజిబార్ ప్రాంతాన్ని ఆక్రమించుకునేందుకు బ్రిటన్ 1896లో జరిపిన యుద్ధం 38 నిమిషాల్లోనే ముగిసిందట. చరిత్రలో ఇదే అతి తక్కువ సమయంలో ముగిసిన యుద్ధం.





వాల్ డిస్నీ రూపొందించిన మౌస్ కార్టూన్ క్యారెక్టర్‌కు ఆయన పెట్టిన పేరు 'మార్టి మర్ మౌస్'. దాన్ని 'మిక్కీమౌస్'గా మార్చిన ఘనత ఆయన భార్యది.

❖ గ్యాలన్ సముద్రపు నీటి నుంచి 115 గ్రాముల ఉప్పుని సేకరించవచ్చు.


❖ ప్రపంచంలోని గాలి మరలన్నీ క్లాక్‌వైజ్ తిరుగుతాయి. కాని ఐర్లాండులో ఆంటీ క్లాక్‌వైజ్(కుడినుంచి ఎడమకు) తిరుగుతాయి.

అంటార్కిటికా ఖండంలో ఇప్పటి వరకు నమోదైన గరిష్ట ఉష్ణోగ్రత -16 డిగ్రీల సెల్సియస్.





సినిమాల్లో డైనోసార్లు వివిధ రంగుల్లో కనిపిస్తాయి. నిజానికి వాటి రంగు ఏమిటో ఇంకా నిర్ధారించలేదు.



ఒంటెకు 3 పొరలుగా కను రెప్పలు ఉంటాయి. ఇసుక తుఫానులప్పుడు రక్షణకు ఇవి ఉపయోగపడతాయి.

# యేసు ఎంత చెప్తే అంత!



1 యోహాను 1వ అధ్యాయం మొదటి వచనం నుంచి చెప్పబడిన కొన్ని విషయాలు. భక్త యోహానుకు ఎంతో ఆసక్తి జనకమైన విషయాలు, అంశాలు. జీవవాక్యాన్ని గురించి, ఆది నుండి ఉన్న సంగతి, మనము వింటూ ఉన్న విషయం, అదే విషయాన్ని మనమంతా కన్నులారా చూచాం. అదే సత్యాన్ని నిదానించి, పరిశీలించి కనుగొన్నాము. స్వయంగా చేతులతో మేము తాకి చూచాము. అది మనకందరికీ కలిగిన ప్రత్యక్షత. అది మా అనుభవం. అది చూచాము, నమ్మాము. దానిని అందరికీ చెప్పాము. చెబుతున్నాము. మా అనుభవం ఇతరులతో పంచుకోకపోతే అది మృతమౌతుంది. వాడని డబ్బు DEAD CAPITAL అవుతుంది. అనుభవైక్య యోగ్యం కాని విషయం మనకు అనవసరం. ఒక కర్ర అంచును నీళ్లలో పెట్టిచూడండి. అది వంకర తిరిగినట్టు కన్పిస్తుంది. అప్పుడప్పుడూ మనకు మతిభ్రమిస్తుంది. తాడును చూచి పాము అనుకుంటాము. చివరికి అంతా మాయ అని తేల్చిపారేస్తాం. వేదాంతులమైపోతాము. దేవుడు ఉన్నాడా? లేడా? అనే మీమాంస మనకవసరం. మన పనేదో మనం చేసుకుంటూ పోతే సరిపోతుంది. పనిలేని కారణం, కారణంలేని పని, మనిషిని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. చాలామంది ప్రార్థనా పరులున్నారు. వారి ప్రార్థన మనవులన్నీ BOUNCED CHEQUES. నాకేదో కావాలి దేవుడా అని అడుగుతారు. దేవుడిస్తాడు. అన్నీ మంచివే ఇస్తాడు. మనిషిని బాగుచేయాలని, మనిషి ఏదో వ్యాసంగంలో బాగుపడాలని అతిగా ప్రవర్తించ కూడదని, తొణకకుండా, బెనకకుండా, నిర్భయంగా మాట్లాడేవాడిని దేవుడిలాంటి వాడు అని అంటారు. కొందరు మహా చెడ్డ వాళ్లుంటారు. ఎందుకని? తాము దేవుడంత మంచివాళ్లమని అందరి చేత పొగిడించుకోవాలని, విపరీతంగా ధానధర్మాలు చేస్తారు. ఇచ్చింది ఇవ్వకుండా మరీమరీ ఇస్తారు. తెగ ఓదారుస్తారు. ఇస్తారు. అవి బాకీలు కాదు. దాతృత్వం. మా చిన్నతనంలో మా ఇంటి దగ్గర ఒక ఆఫీసరు ఉండేవాడు. ఆయన పొద్దునే లేచి ఆఫీసుకి వెల్లేటప్పుడు ఎదురుగా ఎవరు కనపడితే వాళ్లకి తన జేబులో ఎంత ఉంటే అంతా ఇచ్చేసేవాడు. ఆయన చనిపోయిన రోజు దేవుడే చచ్చిపోయినట్లు జనం తెగ ఏడ్చారు. అదెక్కడి విచిత్రమో కాని చాలామంది జీవితాలలో దేవుడు చచ్చాడనీ, దేవుడు బతికేఉన్నాడనీ అది మన ఆలోచనలకు సంకేతంగా పెట్టుకుంటాం. విగ్రహమంటే అదే. “నాకు ఇష్టమైంది”ఏదో అదే నాకు దేవుడు అని అంటాం. ఒకడు “పితృదేవోభవ” అంటాడు. ఒకడు “మాతృదేవోభవ” అంటాడు. జాతికోసం ఒకడు చస్తే, లోకం కోసం చావడానికి మరొకడు నడుంకడ్తాడు. సొంతలాభం కొంత మానుకోమన్నాడు. ఎంత మానుకోవాలి? అందాలు-అలంకారాలు అంటూ ఏవేవో తెగ రాసేస్తుంటారు. జబ్బు మంచిదికాదు. అంచేత అందరికీ ఆరోగ్యం ఉండాలి. ఆరోగ్యస్మరణచేస్తారు. అతని తలంపే రోగకేంద్రితమైంది. “తియ్యటి రోగాలు కమ్మటి మందులు ఉంటాయా?” అని మా బామ్మగారు దీర్ఘాలు తీస్తూ, వేదాంతం వల్లిస్తూ ఉండేది. అన్నదానం, విద్యాదానం పుణ్యానికి ఆధారం. ఇంతకూ పుణ్యం ఎక్కడవుంది? ఇతరులకు పాపం చేస్తే అది పరపీడన. ఉపకారం చేస్తే పుణ్యం. ఈ బేరీజు మినహా మన కెందుకు? మనస్సాక్షి ఎక్కడుంది? నీవు చూచింది, చెప్పింది, విన్నది, అనుభవించింది అంటూ చెప్తే అదంతా మన సాక్ష్యం కిందకే వస్తుంది. సాక్ష్యం చెప్తానంటూ అన్ని చెప్తాముకాని అనుభవించింది మాత్రం చెప్పము. సాక్షులు(కొంతమంది) చెప్పే కల్ల బొల్లి సాక్ష్యాలకు అంతూ పొంతూ ఉండదు. మంచి చెడు అనే విభజన భక్తులు చేసే భజన. తిన్నంత అని ఇష్టం వచ్చినట్లు పారేసి మాది ఎంత సంపన్న దేశమో చూడండి అని అంటుంటారు. మనం దేవుణ్ణి గురించి తర్జన భర్జనలు మానేయాలి. దేవుణ్ణి మన జీవితంలో దేవుడిగానే ఉండనియ్యాలి. “నీవులేవు” అని అంటే దేవుడికేమీ కోపంరాదు. ఎందుకంటే తర్కశాస్త్రం ప్రకారం నీవులేవు అంటే నీవు లేనట్టుగా కనపడుతున్నావు అని అర్థం. ఈ గొడవంతా మనకెందుకు? యేసు మంచిది అంటే మంచిది. కాదు అంటే కాదు. ఆ అమ్మాయి బాగుందా? దేవుడు బాగుంది అన్నాడు కాబట్టి బాగుంది. యేసుకు నచ్చలేదు కాబట్టినచ్చలేదు. దైవజనులైన మా మామయ్య ఆచార్య ఆరార్కే మూర్తి గారు ఎప్పుడూ అంటూ ఉండేవారు. “యేసు ఎంత చెప్తే అంత” అని. అంతకు మించిన సాక్ష్యమూ వద్దు. మనస్సాక్షుల పేకాటా వద్దు.

క్రీస్తునందు ప్రేమతో... శ్రీమతి ఆర్. గిరిజ (ఆచార్య ఆరార్కే గారి కోడలు)




సమయాభావంవల్ల ఈ శీర్షిక అక్టోబర్ 16-31 సంచికలో ఇస్తామని తెలియజేస్తున్నాం. -ఎడిటర్

# యూత్ రిట్రీట్

*అక్టోబర్ 8, యలమంచిలి :* యలమంచిలి బాప్టిస్ట్ సంఘనాయకులు టి.డి.యస్. కుమార్ పర్యవేక్షణలో సంఘయూత్ ఆధ్వర్యంలో ‘ఒన్‌డే యూత్ రిట్రీట్’ జరిగింది. పరిసర ప్రాంత సంఘాలనుండి అనేకమంది యువతీయువకులు పోటీల్లో పాల్గొన్నారు. వాక్యం బోధించుటకు రెవ. డేవిడ్ రాయి(ఈయన క్రైస్ట్ ది సేవియర్ చర్చిలో కాపరిగా పనిచేస్తున్నారు) ఆహ్వానించబడ్డారు. ఉదయం నుంచి సాయంకాల పర్యంతం కార్యక్రమం జరిగింది. మధ్యలో లంచ్ బ్రేక్ ఇచ్చారు. యువతను బలపరిచేందుకు రెవ. డేవిడ్ రాయి శాయశక్తుల ప్రయత్నించారు. ఈ బోధలో కొన్ని సంగతులపై చర్చలు జరిగాయి. ఆ వివరాలు వచ్చే సంచికల్లో...






**నీ చేతుల్లో ఎంత ఖరీదైన బైబిలుందో దేవునికి అనవసరం. అది నీకు మేలు చేయదు. నీ చేతిలో అదో సామాన్య పుస్తకమే.-వైకెయార్.**

# ...వాడు క్రైస్తవుడే కాడు!

భార్యను విడిచివాడు క్రైస్తవుడే కాడు. క్రైస్తవుడే కాని వాడు బైబిల్ బోధింపగలడా? అట్టి వాడిని వెంబడించు వారిలో అనేకుల జీవిత సాక్ష్యాలూ వాడిలానే ఉంటాయి. భార్య భర్తను, భర్త భార్యను విడిచి ఒంటరిగా జీవిస్తుంటారు. లేక ‘ఇంకొకరితో’ ‘కలిసి’ తిరుగుతుంటారు. (ఈ మాట వ్రాయడానికి నా మనస్సు ఒప్పలేదు. కాని అనేకులకు తెలియాలని వ్రాయకా తప్పలేదు). అట్టివారెవరికీ ‘కుటుంబసాక్ష్యాలు’ ఉండనే ఉండవు. అట్టి జీవిత సాక్ష్యాలు గలవారెక్కువై పోతున్నారని వింటున్నాం. ఇది హేయమైన సంగతి. ఇట్టి హేయమైన సంగతులుగల కాపర్లు, సేవకురాండ్రు, ఘనులన్పించుకొంటున్న బోధకుల్లోనూ ఉన్నవని వినుట కడుశోచనీయం.

ఇతరులకు బోధిస్తున్నావు సరే, నీ కుటుంబ జీవితమెలా ఉంది? నీ భార్యతోనే ఉన్నావా? లేక? నీ భర్తతోనే ఉన్నావా? అని ఇతరులు మిమ్మల్ని ప్రశ్నిస్తే తలెత్తుకొని జవాబు చెప్పే స్థితిలో అందరూ ఉండాలి. అట్టివారి బోధలు, జీవితమే సమాజాన్ని మారుస్తుంది. దేవునికి మహిమ తెస్తుంది. దేవుడు మన నుంచి కోరేదిదే. అట్టి ‘దేవునికి స్తోత్రము’.

# శ్రీమతి బి. అమ్మాజీ ప్రసాద్ చేతుల మీదుగా మందిర ప్రారంభం

***సెప్టెంబర్ 5, నక్కపల్లి దరి పెదబోధిగాలం గ్రామం, విశాఖ జిల్లా:*** సీనియర్ పాస్టర్ లేటు బిజెవి ప్రసాద్ సతీమణి అమ్మాజమ్మ నక్కపల్లి దరి పెదబోధిగాలం గ్రామంలో నూతన మందిరాన్ని ప్రారంభించారు. సీనియర్ పాస్టర్ లేటు బిజెవి ప్రసాద్ 'క్రైస్తవనాడు' పాఠకులకు తెల్సినవారే. ఆయన కుమారుడైన రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ తండ్రి సేవలను అందిపుచ్చుకున్నారు. విశాఖజిల్లా అడ్డురోడ్డులో మొదలైన వీరి సేవ దిన దినం ఆయా ప్రాంతాలను దాటుతూ వెళ్తుంది. రానున్న రోజుల్లో డా.బి.డి.కిరణ్‌కుమార్ సేవలు మరింత వృద్ధిచెందాలని, తద్వారా మరింత మంది ఆశీర్వాదానికి పాత్రులవాలని ఆయా ప్రాంత కాపర్లు కోరుతున్నారు. చర్చిప్రారంభమై తర్వాత కాపర్లందరూ డా.బి.డి.కిరణ్ కుమార్‌ను వారి తల్లిని సన్మానించారు. వారు సన్మానాన్ని వద్దన్నా వారు వినకుండా ఆ తల్లికొడుకులపై తమకున్న ప్రేమను చాటారు.. సన్మానించారు.

డా.బి.డి.కిరణ్ కుమారు ప్రార్థనలో ఎంతకన్నీళ్లు విడిస్తే ఈ ప్రారంభోత్సవం జరిగిందో చెబుతూ స్థానిక కాపరి కుటుంబాన్ని గుర్తుచేస్తారు. అలాగే విదేశాల్లోనున్న మిత్రులను, వారి సంఘస్థులను గురించి ప్రార్థించారు. వారి సహకారాన్ని బట్టి వారికోసమూ ప్రార్థించారు. వాక్యంలో బలిపీఠాన్ని గురించి వివరిస్తూ.. అది ప్రభువైన యేసుక్రీస్తు సంఘానికి సాదృశ్యంగా ఎలా ఉందో విశదీకరించారు. వర్షం ఆటంకంగా ఉండొచ్చన్న విధంగానే కన్పించినా.. చివరివరకూ వాతావరణాన్ని అనుకూల పరిచిన దేవుడు అందరూ స్తుతించారు. ఇక డా.బిడి కిరణ్ కుమార్ అనుహ్య రీతిన తన చెల్లెళ్లను, వారు పరిచర్యకు అందిస్తున్న సహాయం సహకారాలను గుర్తుచేసుకున్నారు. వారికీ తన కృతజ్ఞతలు తెలిపారు. అనుహ్యారీతిన అని ఎందుకన్నానంటే, అయనెప్పుడూ దేవుని కార్యాల్లో తన వారిని, తుదకు తన్ను గూర్చి కూడా చెప్పరు. ఆయన తన ఇద్దరు చెల్లెళ్ల గురించి, వారి భర్తలందిస్తున్న సహకారాన్ని గురించి చెప్పినప్పుడు కాపర్లతో సంతోషం కన్పడింది. చెల్లెళ్లలో ఆశ్చర్యం కన్పడింది. కాపర్లైతే ఇది ఆయనకు తండ్రి వలన సంక్రమించేదని సాక్ష్యమిచ్చారు. ఆయన తండ్రి సీనియర్ పాస్టర్ బిజెవి ప్రసాద్ కూడా తన చెల్లెళ్లను ఎంతో ప్రేమించేవారని గుర్తుచేసుకున్నారు. అదే ఒరవడి డా।బి.డి.కిరణ్ కుమార్ లోను నెరవేరుతుందన్నారు. కార్యక్రమానంతరం డా।బి.డి కిరణ్ కుమార్ తన తండ్రిని యొక్క ప్రభావం తన మీద ఎంతో ఉందన్నారు. ఆయన తనకు ఉన్నత చదువుతో బాటే అత్యున్నత సేవాజీవితాన్ని అందించారన్నారు. దేవునికి కృతజ్ఞతలు చెప్పారు. ముగింపు ప్రార్థన శ్రీమతి అమ్మాజి చేసారు. క్రీ।శ.2009 అక్టోబర్17న సీనియర్ పాస్టర్ బిజెవి ప్రసాద్ నిద్రించారు. 2011 అక్టోబర్17న స్థానిక అడ్డురోడ్డు చర్చిలో జ్ఞాపకార్థం కూటమిని జరుపుతున్నారు.









## సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ గారు

2009 అక్టోబర్ 17న ప్రభువునందు నిద్రించిన విషయం పాఠకులకు తెలిసిందే. అడ్డురోడ్డు జంక్షన్ క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్ వ్యవస్థాపకులుగా ఆయన ఆయా ప్రాంతీయులందరికి చిరపరిచితులే. ఆయన చేసిన సేవల్ని ఆయా ప్రాంత కాపర్లు అందరు ఈ సందర్భంలో మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. జరుగబోవు ఆయన జ్ఞాపకార్థకూడికలో ఆయనకు తమకున్న అనుభంధాన్ని పంచుకోవడానికి ఆయత్తపడుతున్నారు.

# మారని జైలు...!

◆ నాడు హత్యానేరంపై ఖైదీగా... నేడు క్రీస్తు ఖైదీగా అదే జైలుకు

◆ ఎక్కడ ఖైదీగానున్నాడో అక్కడికే క్రీస్తు శిష్యునిగా సువార్త ప్రకటించిన పాస్టర్ శివ శంకర్ లాజరస్

***అక్టోబర్ 8, విశాఖపట్నం :*** విశాఖ సెంట్రల్‌జైల్లో క్రీస్తు సువార్త ప్రకటించుటకు పాస్టర్ శివశంకర్ లాజరస్ తన బృందంతో వెళ్లారు. ఖైదీగా ఒకప్పుడు ఇదే జైల్లో తాను హత్యానేరంపై శిక్షించబడ్డానని ఇప్పుడు అదే జైలుకు క్రీస్తును గూర్చి ప్రకటించే భాగ్యాన్ని దేవుని కృపవల్లే పొందానని ఖైదీలతో తను స్వానుభవాన్ని పంచుకున్నారు పాస్టర్ శివశంకర్ లాజరస్. 'జైలు అధికారులైనా, ప్రజలైనా మనల్ని మారమంటారు. కాని క్రీస్తు అయితే మనల్ని మారుస్తానంటారు'. అని క్రీస్తును గూర్చి బలంగా ప్రకటించారు. తదనంతరం ఖైదీలకు పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డి.ఐ. ఎం.ఆర్.పి. బాబు, శ్రీకాంత్, సురేష్, విజయవాడనుండి కొండవీటి విజయకుమార్, డా.లూకా, ఎ.యు. హైస్కూల్ హెచ్‌ఎమ్ సలోమిలు పాల్గొన్నారు. ఖైదీలకు బైబిల్సు ఇస్తానని సలోమి వాగ్దానం చేసారు. కార్యక్రమానికి సహకరించిన అధికారులు సూపరిండెంట్ జయవర్ధన్, మారుతి రమేష్ (డి.ఎస్.), నర్సింహస్వామి (జైలర్), నోమన్ రాజు (డి. జైలర్) సహకరించారు. జైలర్ లచ్చన్న సువార్త కార్యక్రమ ఏర్పాట్లకు అనుమతులను పర్యవేక్షించారు. వార్డెన్ కుమార్ సహకరించారు.








పాస్టర్
శివశంకర్ లాజరస్

# విశాఖలో ఆరాధన TV రెండో వార్షికోత్సవం



ఆరాధన టి.వి ఛైర్మన్ పాల్ దేవప్రియం

<u>సెప్టెంబర్19, విశాఖ :</u> స్థానిక బెజ్ కృష్ణా హెూటల్లో ఆరాధనా TV రెండోవార్షికోత్సవ వేడుకలు జరిగాయి. పరిమిత సంఖ్యలో ప్రముఖులు ఆహూతులుగా ఆహ్వానించబడ్డారు. ఎఎంజి జయకుమార్‌రావు, శామ్యూల్ కర్మోజి, పి.యేసుపాదం, ట్రినిటి చర్చి కాపరి రాజరత్నం, డా॥లూక్, విజయనగరం సిమ్స్‌చర్చి కార్యదర్శి సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్, 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై.కనకరాజు తదితరులున్నారు. ఆరాధన TV ఛైరన్ పాల్ దేవప్రియం మాట్లాడుతూ ఈ పరిచర్య ప్రభువును ఘనపర్చేదిగా ఉండాలని అందుకోసం మీరంతా సహకరించాలని, ప్రార్ధించాలని కోరారు. గ్రామాలను దత్తత తీసుకుని ప్రతివారు సహకరించాలన్నారు. అనేక గ్రామాల్లో సువార్త అందట్లేదన్నారు. తమకు పదివేలు ఆపైన ఒక్కొగ్రామానికి ఖర్చవుతుందన్నారు. దాంతో ఒక్కొగ్రామంలో రిసీవర్లు ఆయా కేబుల్ ఆపరేటర్లకు ఇస్తామన్నారు. వాటి ద్వారా తమTV కార్యక్రమాలు ఆయా గ్రామస్తులు చూడగలరన్నారు. తద్వారా సువార్త గ్రామాలకు చేరుతుందన్నారు. ఈ పరిచర్యలో మీరంతా పాలివారవాలన్నారు. తమకు విశాఖలో ఎఎంజి జయకుమార్‌రావు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఆయన పెద్దదిక్కై మమ్మల్ని నడిపిస్తున్నారన్నారు.











అందుకనుగుణంగానే డా॥ఎన్.జయకుమార్‌రావు స్పందించారు. తమ వంతు సహకారమెల్లప్పుడూ ఉంటుందన్నారు. బ్రదర్ శామ్యూల్ కర్మోజి మాట్లాడుతు ఆరాదన TV లో వాక్యంవిని ఓ పోలీసు ఆఫీసరు తాను చేద్దామనుకున్న తప్పు చేయకుండా ఎలా రక్షించబడ్డారో చెప్పారు. ఆ పోలీసు ఆఫీసరు తనకు ఫోన్‌చేసి చెప్పిన విధానాన్నిబట్టి ఆయన మార్పును బట్టి ఆరాధన TV వారిని అభినందించారు. డిఐజి చంద్రమౌలి, ఆయనశ్రీమతి, పాస్టర్‌రాజారత్నం ఆరాధన TV వారికి సూచనలను, సలభాలనిచ్చారు. ముగింపు ప్రార్ధన డా॥లూక్ చేసారు. భోజనాలతో కార్యక్రమం ముగిసంది. 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై.కనకరాజు డా॥ఎన్.జయకుమార్‌రావు చేయిపట్టుకొని తీసుకెళ్లి ఆరాధన TV ఛైర్మన్ పాల్ దేవప్రియమ్‌కు పరిచయంచేస్తూ మంచి సాక్ష్యం మిచ్చారు. అంతకు ముందే విజయవాడ 'స్వరదీపిక' ఎడిటర్ శివాజిరాజు కూడా ఎడిటర్‌ను ఛైర్మన్‌కు పరిచయం చేసారు.

కార్యక్రమానికి ముందు నుంచే 'క్రైస్తవనాడు'ను గుర్తించి సంప్రదించిన ఆరాధనTV ఛైర్మన్ పాల్‌దేవప్రియం గార్కి, జి.డేవిడ్ గార్కి, మరియు వారి సిబ్బందికి 'క్రైస్తవనాడు' కృతాజ్ఞతాభినందనలు తెలుపుతోంది. *-ఎడిటర్ మరియు సిబ్బంది.*



ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | కొత్త తరానికో పాతకథ

ఒక భూస్వామి ఓ ద్రాక్షతోట వేశాడు. దానిచుట్టూ ఒక గోడ కట్టించాడు. ద్రాక్షతోటకు కావలసిన ఏర్పాట్లన్నీ చేసి, ఆ తోటను కొంతమంది రైతులకు కౌలుకిచ్చి ప్రయాణమై దూరదేశం వెళ్లాడు. పంటకాలం రాగానే తనకు రావలసింది ఇమ్మని ఒక సేవకుడిని వాళ్ల దగ్గరకు పంపించాడు. కాని ఆ రైతులతణ్ణి పట్టుకొని కొట్టి వట్టిచేతులతో వెనక్కు పంపారు.

ఆ యజమాని ఇంకొక సేవకుడిని కూడా పంపాడు. వాళ్లతణ్ణి ఏకంగా చంపేశారు. ఆ తరువాత ఆయన ఇంకొక సేవకుడిని పంపాడు. వాళ్లు వాడి తలపై బాది అవమాన పరిచారు. అలా ఆయన పంపిన వాళ్లలో కౌలుదార్లు కొందర్ని కొట్టడం, కొందర్ని చంపడం జరిగింది.

ఇలా లాభంలేదని భూస్వామి తన కుమారుణ్ణి పంపాడు. ఈసారి రైతులంతాకూడి, వారసుడు వచ్చాడు. వాడిని చంపేస్తే ఇక వారసత్వం మనకే దక్కుతుందని, అతణ్ణి హతమార్చి ఆ ద్రాక్షతోట అవతల పడేశారు.

అప్పుడు యజమాని తానే స్వయంగా వచ్చి, కౌలుదార్లను చంపించి, ఆ తోటను వేరే వాళ్లకు కౌలుకిచ్చి వెళ్లాడు.

భావం: ద్రాక్షతోట ఈలోకం. యజమాని దేవుడు. కౌలుదార్లు యేసును చంపిన యూదులు. సేవకుడు దైవదూతలు. కుమారుడు మానవ కళ్యాణం కోసం సిలువ మీద రక్తం కార్చి మరణించిన యేసుక్రీస్తు. ఇంకా లోతుగా తెలుసుకోవాలంటే ఉచిత పుస్తకాల కోసం మాకు వ్రాయండి. అనుమానాలు వస్తే మళ్ళీ వ్రాయండి. మీ ఉత్తరంలో ఇది చదివిన పత్రిక పేరు కూడా వ్రాయాలి.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## వాగ్దానాల్లో ముందంజ! నేరవేర్చుటలో వెనుకంజ?

**మీరిట్టి కోవలో ఉన్నారేమో? సరిచూచుకోండి... ఉంటే సరిచేసుకోండి!**

**క్రైస్తవులు ఇలా ఉండరాదంటోంది బైబిలు. జాగ్రత్త! దేవుని వాక్యానికి వ్యతిరేకులుగా ఉండొద్దు. వాగ్దానాలు చేసి నెరవేర్చుటలో వెనుకంజ వేసినవారు లేఖనాలకు వ్యతిరేకులై తమ బ్రతుకుల్లో పొందాల్సిన దేవుని ఆశీర్వాదాలను పోగొట్టుకున్నట్లే! అందువల్ల వాగ్దానాలు చేసే ముందే ఆలోచించుకోండి.**

**చేసింది చేసినట్లు... చేయంది చేయనట్లు... చెబుతుంది 'క్రైస్తవనాడు'. అందెట్టి పక్షపాతమూ లేదు. తరతమ బేధాలు అసలే లేవు. లోక ఐశ్వర్యాల కోసం కాదు మా ఆరాటం! క్రీస్తు ఐశ్వర్యం కోసమే మా పోరాటం!! పొందిన క్రీస్తు ఐశ్వర్యాన్ని అనేకులకు చేరివేయుటకే మా ఆరాటం!!! తద్వారానే 'క్రైస్తవనాడు'కు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. అందుకు సహకరిస్తున్న మీకూ మా వందనం.**



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*